కథ

మాతృమూర్తి

ఐశ్వర్య

అయిదింటికే మెలకువ వచ్చేసింది. గుబులుగా వుంది. అలవాటుగా పక్కకు ఒరిగి జ్యోతి మీద చేయి వేసి దగ్గరకు లాక్కుందామని చూశాను. ఎంతకీ అందించి కాదు. మంచం మీద నేను తప్ప ఎవ్వరూ లేరు. చప్పున గుర్తొచ్చింది జ్యోతి పిల్లల్ని తీసుకుని వీకెండ్‌కి వాళ్ళున్న గారింటికి వెళ్ళిందని.

ఆశాభంగంలా [illegible] ఛీ! ఈ ఆడవాళ్ళంతా ఎప్పుడూ ఇంతే! [illegible] అనుకుంటూ చలిని తట్టుకోవడానికి [illegible] దుప్పటిని ముసుగెట్టి మళ్ళీ ఒక కునుకు తీద్దామని యత్నించాను. అదీ పిలుయింది కాదు.

సెలవు రోజుల్లో ఎందుకిలా మెలకువ వచ్చేస్తోంది? ఆఫీసున్న రోజుల్లో ఏడింటి వరకూ లేవనని జ్యోతి గొడవ పెట్టేస్తుంటుంది. డ్యూటీ వున్న రోజుల్లో మనిషికి మెలకువ రాకపోవడానికి కారణం డ్యూటీ చేయడం ఇష్టం లేకనా?. ..."మామ్" అన్నట్టు మనిషికి ఏ పనయితే చేయడానికి ఇష్టం వుండదో ఆ పనిని మర్చిపోయినట్టుగా నటిస్తాడు. జ్ఞాపకం వుంచుకోవడానికి ఇష్టపడడు.. బాగానే వుంది. మరి సెలవు రోజున ఎందుకు త్వరగా మెలకువ వస్తుంది?

స్వరూపం లేని ఆలోచనలని బుర్ర నుంచి నెట్టేసి మళ్ళీ నిద్ర పోవడానికి ప్రయత్నించాను. ఎంతకీ రావంటుంది. ఇది కూడా అంతే. అవసరమైనప్పుడు రాదు. ఆఫీసులో సిన్సియర్‌గా డ్యూటీ చేసే సమయంలో వచ్చి అమాంతంగా రెప్పలమీద వాలుతుంది..ఎంత తరిమి కొట్టినా పోనంటుంది... అసలు మనిషి జీవితమే అంత! వద్దన్నది వెంట పడడం!. ..కావాలన్నది దొరక్కపోవడం...!

'ఛీ..వస్తే ఎంత? రాకపోతే ఎంత? నిద్ర కోసం ఇప్పుడిక ప్రయత్నించను. ఒకవేళ వచ్చినా నిద్ర పోను' అని నిర్ణయించుకుని దుప్పటిని కాలితో తన్ని లేచి కూర్చున్నాను.

అప్పటికే మూసివున్న కిటికీ రెక్కల్లో నుంచి వెలుతురు బలవంతంగా గదిలోనికి ప్రవేశించాలని ప్రయత్నిస్తోంది. అంతటితో ఆగకుండా గదిలోని చీకటిని చీల్చి చెండాడాలని యత్నం చేస్తోంది. నాకు చిరాకేసింది. చీకటంటే నాకెంతో ఇష్టం. దాన్ని హింసిస్తోన్న వెలుతురు మీద ఆ తొలి సంధ్యలో నాకు విసుగెత్తింది.

సిగరెట్టు వెలిగించాను. వేడి చాలడం లేదు.

కాఫీ తాగితే బావుణ్ణు! కలిపిచ్చేవాళ్ళేరీ?..పోనీ! చేద్దామంటే చేతకాదే!. అయినా జ్యోతి ఇప్పుడే వెళ్ళాలా? తన తల్లి తన చిన్నప్పుడు ఎప్పుడూ వాన్నను వదిలి వెళ్ళేది కాదు. అమ్మ తెల్లవారు ఝామున నాలుగింటికి లేస్తే రాత్రి పదకొండింటికి పడుం వాల్చేది. ఇంటి పనీ, వంటపనీ, తోట పనీ, పిల్లల పనీ, అన్నింటికంటే ముఖ్యంగా నాన్నపనీ ఎంతో శ్రద్ధగా చేసేది. రాత్రి పిల్లల్ని నిద్ర పుచ్చి, మొగుడికి కాళ్ళు పట్టి అతడు నిద్ర పోయాకనే తను నిద్రపోయేది. పడుకున్నాక పాలు తోడు వేసిందో లేదో అన్న అనుమానం వచ్చిందే తడవుగా, మళ్ళీ చుట్టింటి వైపు పరుగెత్తేది. ఈరోజుల్లో ఆడవాళ్ళకి అసలు పనులేమున్నాయని? అన్నింటికీ ఎలక్ట్రానిక్స్ గూడ్స్ వచ్చేశాయిగా! పని తక్కువై కొట్టుకుంటున్నారు. ఎప్పుడయినా మనసయి రాత్రిళ్ళు దగ్గరకు తీసుకుంటే–

"ముడ్ లేదండీ' అంటారు.

ఆ 'మూడో', 'నాలుగో' ఎప్పుడొస్తుందో తెలీదు మరి. సరే! మగాడికొచ్చిన మూడ్‌నేం చేయాలో తెలీక కౌగలించుకుంటే 'సర్వపరిష్వంగం' అంటారు. అదంటారు..ఇదంటారు..వీళ్ళ వసలు చుట్టింట్లో మంచి బయటికి రానిచ్చినోడిని అనాలసలు...ఇప్పుడు చుట్టిళ్ళనీ, పైటల్నీ తగలేయాలంటున్నారు.

ఉదయం లేచింది మొదలూ హడావిడే. పచ్చని వాకిట్లో మంచులో తడిసిన ముగ్గుని చూసి ఎన్నాళ్ళయ్యింది? పిల్లల్ని రెడీ చేసి స్కూలుకి పంపడం కూడా పెద్ద పనే అనుకుంటున్నారు. ఇంటా బయటా చాకిరీ చేస్తున్నామంటారు..వీళ్ళు చేసే చాకిరి తోనే ప్రపంచమంతా నడుస్తున్నట్టు! అదేమంటే...

'రావణాసురుడి అంశలైన ఈ కాలం పిల్లల్ని మీరొక్కరోజు రెడీ చేసి చూడండి! తెలుస్తుంది' అంటూ సవాలు. పేసురుతారు. మాటకి మాట రిటార్టివ్వడం అనవాయితీ అయిపోయింది. ఎవరి కోసమూ ఎవరూ ఇక్కడ సర్దుకుపోరు. అడ్జెస్ట్‌మెంట్ అన్న పదం ఎప్పుడో ఉపేక్షింపబడిందిక్కడ.

హడావిడిగా పిల్లల్ని రెడీ చేయడం...మొగుడికింత పండి దపాతీ బాక్స్‌లో సర్దేయడం...తనింత పుక్కుకుని స్నానం చేసేయకుండా ఆఫీసుకి పరుగెత్తడం...మధ్యాహ్నం ఆఫీసులో బాక్సులోని ఎండిపోయిన అన్నం తింటుంటే అమ్మ కొసరి కొసరి వడ్డించే అన్ని రకాల రుచులూ గుర్తొస్తాయి.

పంచభక్ష్య పరమాన్నాల సంగతి ఎలా వున్నా ప్రస్తుతం మాత్రం కాఫీ కోసం నాలుక గట్టిగా పీకుతోంది.

లేచి లుంగీ సర్దుకుని, చొక్కా తొడుక్కుని తలుపుకి తాళం పెట్టి వీధి చివరనున్న టీకొట్టు వంక నడిచాను. ఈ నాయరు టీకొట్టు మామూలుగా

నేను ఆఫీసుకి వెళ్ళేటప్పుడు ఇంటికి చాలా దగ్గరగా వున్నట్టుంటుంది. ఇప్పుడేమో జరిగి, జరిగి చాలా దూరం వెళ్ళిపోయినట్టుగా ఎన్ని అడుగులేసినా రావడం లేదు. వాకిళ్ళు కడుగుతున్న ఆడవాళ్ళని తప్పించుకుంటూ హడావిడిగా టీకొట్టుకు చేరాను.

నాయర్ కన్పించలేదు. నాయర్ భార్య కుట్టియమ్మ టీలందిస్తోంది వచ్చిన వాళ్ళకి.

"నాయరేడీ!" అరుబయట వేసి వూగులాడుతోన్న సన్నటి బెంచీ మీద కూలబడుతూ ప్రశ్నించాను.

"ఇదిగో! ఈ వసారా వూడిపోయిందయ్యా. తాటాకు కొట్టుకురావడానికి వెళ్ళాడు. ఎండబడితే కొట్టు ఖాళీ అయ్యిద్దయ్యా" అంటూ సగం మళయాళంలోనూ, సగం రాని తెలుగులోనూ వివరించింది కుట్టి.

తాటాకు గుడిసె ముందర తడికెలు కప్పిన పందిరి...అందులోనే ఒక పక్కగా ఎత్తయిన మట్టి పొయ్యి...మరో వంక కష్టమర్లు కూర్చోవడానికి వీలుగా రెండు, మూడు బెంచీలు...పందిరికి కప్పిన ఆకంతా అక్కడక్కడా లేచిపోయి ఎండంతా గుడిసెలోనే వుంటోంది.

అందరికీ అన్ని జవాబులూ చెబుతూనే నాకు కాఫీ అందించింది కుట్టి. మొదటి గుక్క నోట్లోకి తీసుకుంటూ కుట్టికేసి నిశితంగా చూశాను. ముద్దబంతి పూవులా నిండుగా వున్నాయి కుట్టి శరీర భాగాలు ఎవరో సృష్టికర్త కూర్చినట్టుగా...కుట్టి ఈ వూరొచ్చిన తొలి నాళ్ళలో పైట వేసుకునేది కాదు. ఆమె సౌందర్యాన్ని చూడ్డం కోసమే జనం ఎగబడి టీ తాగేవాళ్ళు. క్రమంగా కుట్టికి అర్థమైంది తమ ప్రాంతంలోలా పైట లేకుండా తిరగడమన్నది ఇక్కడ సామాన్యం కాదని.



"బి ఎ రోమన్ వెన్ యు ఆర్ ఇన్ రోమ్" అన్నట్టు కుట్టి చీర కట్టుకోవడం మొదలుపెట్టింది. అప్పటికే మళయాళ దేశపు లవంగ టీకి జనం బాగా అలవాటు పడిపోయారు.

కాఫీ చివరి గుక్క తాగుతుండగా మట్టి రోడ్డును చీల్చుకుంటూ భీకరమైన హారన్ శబ్దంతో వచ్చి ఆగింది ఎర్ర బస్సు. ఆ వూరికి ఉదయం వేళ వచ్చేది ఆ ఒక్క బస్సు మాత్రమే. జ్యోతి ప్రతి రోజూ ఈ బస్సు పట్టుకునే సమీప గ్రామానికి వెళ్ళి 'సద్యోగించి' వస్తుంటుంది.

"బస్సులో వెళ్ళి బస్సులో రావడమే కదా!" అంటూ ఎన్నోసార్లు ఎత్తిపొడిచేవాడ్ని. ఆ బస్సులో నుంచి దిగుతున్న జవాన్ని గమనిస్తుంటే...తిరిగి బయల్దేరే అదే బస్సులో ఎక్కడానికి కాచుకున్న జవాన్ని చూస్తుంటే జ్యోతి ప్రతి రోజూ రెండు యజ్ఞాలు చేస్తోన్న సంగతి అర్థమైంది.

కూరగాయల బుట్టల వాళ్ళూ, ఎండు చేపల వాళ్ళూ, పచ్చి చేపల వాళ్ళూ, కంకులు, పండ్ల వ్యాపారులూ... ఒక్కటనేమిటి! అన్ని రకాల వాళ్ళూ వ్యాపారం చేసుకోవడానికి, పొట్ట పోసుకోవడానికని ఆ బస్సు నుంచి దిగుతున్నారు. వీళ్ళు ఇవన్నీ ఇక్కడ అమ్ముకుని తిరిగి అదే బస్సులో సాయంత్రం ట్రివ్వక్కి వెళ్ళిపోతారు. వూరూరుకూ రోడ్లు వేశాక, బస్సులొచ్చాక ప్రపంచం చాలా చిన్నదై పోయింది. నాగరిక సంస్కృతి పెరిగిపోయింది.

ఆలోచనలకు ఫుల్‌స్టాప్ పెడుతూ కాఫీ గ్లాసు పక్కన పెట్టి కుట్టియమ్మకి ఇవ్వడానికని పర్సు నుంచి చిల్లర తీస్తోన్న నా కళ్ళు హఠాత్తుగా బస్సు వాకిలికి అతుక్కుపోయాయి. కదిలే అందానికి నిర్వచనంలా, అప్పుడే వికసిస్తోన్న కలువ రేకులా, రెండు చేతుల్తోనూ బుట్టని దించడంలో, వంగిన నడుము భారాన్ని మోస్తూ, ఎద పొంగులు బిగుతైన జాకెట్లో స్వేచ్ఛ కోసం ఆరాట పడుతూ...నా కళ్ళు చెదిరిపోయాయి. ఆమె దిగి బుట్ట (గంప) కింద పెట్టుకుని చుట్టూ పరికించి చూసింది. నేను ఆమె ఉనికిని గమనించని వాడిలా ఒకసారి చుట్టూ పరకాయించి చూశాను. దాదాపుగా అందరి కళ్ళూ అక్కడే అతుక్కుపోయి వున్నాయి. ఛీ!ఛీ! ఏం మనుషులో బాబూ! డర్టీ రోగ్స్.. ఎంత ఆబగా చూస్తున్నారో ఒక్కొక్కరూనూ...వీళ్ళ చూపులు తగలెయ్యా!" అనుకుంటూ (నన్ను మినహాయించుకుని) అటుకేసి చూశాను.

విచిత్రంగా ఆమె కుట్టియమ్మ అంగడి వైపే వస్తోంది. అలా బుట్ట నెత్తిమీద పెట్టుకుని ఆమె అడుగులు వేస్తోంటే ఆమె కాలికున్న లావుపాటి

గజ్జెల చప్పుడుతో అక్కడున్న అందరి గుండెలూ గుబగుబలాడుతున్నాయి. గోచి పోసి కట్టిన [illegible] ప్రాల జాకెట్టుతో, నెత్తి మీద బరువుతో ఆవిడ నడుస్తోంటే, జఘన భాగం లయబద్ధంగా కదులుతోంది. తలమీద బుట్టకి ఒక చేయి ఆధారంగా వుంచడంతో బాహుమూలాల్లో ఆమేతకి జాకెట్టు చెమటతో తడిసి వుంది. నాలో ఉదయం నుంచీ రేగుతోన్న చిరాకుని ఆ 'తడి' మరీ రేపినట్టయింది.

కుట్టియమ్మకి మరో కాఫీ కొట్టమని చెప్పి మళ్ళీ వూగులాడే బెంచీకి అంకితమయ్యాను. నాకు కాఫీ అందిస్తూ–

"ఏ వూరమ్మా మీది?" ప్రశ్నించింది కుట్టియమ్మ ఆవిడ బుట్టని కిందికి దించుతుండగా.

"అదేంటి మళయాళమ్మా! మర్చిపోయావా నన్ను?" నవ్విందామె బుట్టను కిందికి దించి మెల్లిగా పైకి లేస్తూ...

ఆ నవ్వు షాంపూ ప్రకటనలో అమ్మాయి సిల్కు జుత్తుని వెనక్కి విసిరినప్పుడు మెరిసిన మెరుపులా వుంది. విస్తుబోయి చూస్తున్నాన్నేను.

"ఓ గౌరమ్మా! నువ్వా! భలే మారిపోయావే! జానా దినాలయి పోయిందే మా వూరొచ్చి..నువ్వే మర్చిపోయినట్టున్నావు?" మళయాళ యాసని జోడిస్తూ అప్పుడే గౌరమ్మని గుర్తుపట్టిన దానిలా ఆశ్చర్యాన్ని ప్రకటించింది కుట్టియమ్మ.

"ఏదోలే మళయాళమ్మా...యాపారం చేసుకునే వారికి ఒక వూరేంది! వాడేంది! ఈ నడవంతా తూరువు పల్లెలికి పోతుణ్ణా...కాఫీ ఒకటియ్యి... తాగేసి వూరి మీద పడతా" నుదుటికి పట్టిన చెమటని తుడుచుకుంటూ బుట్టలోని రంగురంగుల గాజుల్ని వాజూగ్గా సర్దుతోంది గౌరమ్మ.

"యా వూర్నొండొస్తుండావూ" అప్పటిక్కొంత చనువేర్పడి మాటలు కలిపాన్నేను.

"గూడలమర్రి అయ్యా...ఏదో పొట్ట పోసుకోవడానికి వూరూరా తిరుగుతుంటాను" చెప్పింది గౌరి.

"గూడలమర్రి" అనగానే చప్పున మృదుల జ్ఞాప కానికొచ్చింది. మృదుల నా క్లాస్‌మేట్. చాలా సార్లు తమ వూరిలోని కొండలు, చెట్లు ప్రవహిస్తోన్న నదీ, కదిలిస్తోన్న ప్రకృతీ చూడ్డానికి రమ్మనమని అంటూంటే ఓసారి నేనూ, ప్రసాదూ వెళ్ళాం. మేము మాటల్లో వుండగానే చివరి బస్సు వెళ్ళిపోవడంతో ఆ రాత్రి అక్కడే వుండిపోవాల్సి వచ్చింది.

ప్రసాద్ తన బంధువులింటికి వెళ్ళొస్తానని వెళ్ళిపోయాడు. ఆ రాత్రి భోజనాల సమయంలో వడ్డిస్తోన్న అమ్మాయిని చూసి అడిగాను "మీ బంధువులమ్మాయా?" అని.

"కాదు..ఏం?...బావుందా?" అంది మృదుల.

ఇబ్బందిగా సమాధానం చెప్పకుండా మౌనంగా వుండిపోయాను.

ఆ రాత్రి చాలాసేపు మాట్లాడుకున్నాక నాకు కేటాయించిన గదిలోకి వెళ్ళేసరికి అక్కడుందా అమ్మాయి.. పేరు కనకవల్లి..మృదుల ఇంట్లో వాళ్ళంతా చీటికి మాటికీ 'కనకా' అని పిలుస్తుండగా విన్నాను. ఆ అమ్మాయి లేకుండా ఆ ఇల్లు ఒక్క రోజు కూడా ముందుకు సాగదేమో వనించింది.

కనక, నా గదిలో వుండటం చూసి ఒక్కడుగు వెనక్కేశాను.

"ఫర్వాలేదు లెండి..మృదులమ్మే చెప్పింది నన్ను మీతో పడుకోమని..నేనీ ఇంటి పనిమనిషి కూతుర్ని..." చెప్పిందా అమ్మాయి.

దిమ్మ తిరిగిపోయింది నాకు.

స్విచ్ వేస్తే, ఫ్యాను తిరిగినంత సాధారణంగా, కిటికీ తెరిస్తే గాలి రివ్వు దూసుకొచ్చినంత సహజంగా, మీకు ఈ వక్కపొడి ఇచ్చి రమ్మన మన్నారండీ మృదులమ్మ అన్నంత ఇదిగా 'మీతో పడుకోమన్నారని' చెబుతోంది కనకవల్లి.

దిగ్భ్రాంతి నుంచి తేరుకోవడానికి నాకు చాలా సేపే పట్టింది.

తేరుకున్నాక మాత్రం 'అక్కర్లేదు, దయచేసి వెళ్ళిపో" అంటూ ద్వారం వంక చూపించాను. ఆతర్వాత తలుపు మూసివట్టున్నాను.

తలుపయితే మూయగలిగాను కానీ, తలవుల్ని మాత్రం కాదు.

మృదుల, ఆమె కుటుంబ సభ్యులూ తనని గురించి ఏమయినా అనుకుంటారని మొహమాటపడి వద్దన్నాడా తను...! వద్దని పొరపాటు చేయలేదు కదా! అన్న మీమాంసలో ఆ రాత్రి బళ్ళున తెల్లారిపోవయింది.

ఆ తర్వాత లలిత చెప్పింది ఇక్కడ ఇటువంటివన్నీ సర్వసాధారణమనీ, అతిథులకోసం కనకే కాదు కనక వంటి వారిక్కడ ప్రతి ఇంట్లోనూ వుంటారనీ.

"అయ్యా..చిల్లర" కుట్టియమ్మ మాటల్తో గూడలమర్రి నుంచి ఈలోకంలోకి వచ్చిపడ్డాను. చటుక్కున పరికించి చూశాను చిల్లర తీసుకుంటూ. అప్పటికే గౌరి అక్కడ లేదు.

గతం తాలూకు ఆలోచనల్లో పడి ప్రస్తుతాన్ని విస్మరించినందుకు నన్ను నేను తిట్టుకుంటూ, చిల్లర జేబులో పడేసుకుని మెల్లిగా ఇంటిదారి పట్టాను. చెత్త కుప్పల్లో జీవితాల్ని ఏరుకుంటున్న ఇద్దరు పిల్లలు నల్లగా మసిబారిన మొహాలతో నాకు అడ్డంగా పరుగెత్తారు. తొమ్మిది గంటలైనా ఇంకా ఎండ రాలేదు.

*** *** ***

స్వయం పాకంతో తినీ తినకుండా ఒక పుస్తకం పట్టుకుని ఈజీ ఛైర్లో నడుం వాల్చాను. సమయం మధ్యాహ్నం మూడు గంటలయింది.

బాబీ డియోల్ ధీమా

'సోల్జర్' సినిమా బాగా ఆడినా ఆడకపోయినా కొద్దో గొప్పో పేరు తెచ్చి పెట్టేసరికి మళ్ళీ అదే టీముతో అక్షయ్‌కుమార్‌ని కూడా కలిపి మరో సినిమా తీస్తున్నారు. అంతే కాకుండా కుందన్ షా తీస్తున్న 'హమ్‌తో మొహబ్బత్ కరేంగే', సన్నీ డియోల్ తీస్తున్న 'దిల్లగీ', రాజ్ కన్వర్ తీస్తున్న 'బాదల్' సినిమాలు చేతినిండా ఉన్నాయి. ఇంక ఈ సంవత్సరం అంతా చూసుకోనక్కరలేదని ధీమాగా ఉన్నాడు బాబీ.

"గాజులమ్మో గాజులు..హైదరాబాద్ గాజులు, వెల్లూరు పాదా గాజులు..అన్ని సైజుల్లో రకరకాల ఫ్యాన్సీ గాజులు" అంటూ గౌరి గొంతు విన్పించింది తమింటి ముందాగి.

"అమ్మా..గాజులూ.." అంటూ అరుస్తోంది.

నా గుండెల్లో ఉత్సాహం అదుపుతప్పి ఉరకలు వేసింది.

"ఏం గౌరీ! గాజులైపోయాయా?" అన్నాను.

'అరె! నువ్వా అయ్యా..మీదా ఈ ఇల్లు" అంది ఆశ్చర్యపోతూ.

ఆ తరువాత నా ప్రశ్నకు జవాబుగా "అవ్వడే యాడయిద్దయ్యా...ఎండన పడి తిరగ తావే వుండాను" మదుటన పట్టిన చెమటను, బొడ్డున దోపిన పైట కొంగు తీసి అద్దుకుంటూ చెప్పింది.

"రా..రా.. ఇలా కూర్చో" పిల్చాను జాలి కురిపిస్తూ.

ఆ తర్వాత లోపలకెళ్ళి చల్లని మంచినీళ్ళు తెచ్చి ఇచ్చాను. తాగి గ్లాసు కిందబెట్టి "అయ్య చల్లగుండాలి" అంది.

"అన్నం తిన్నావా?" ప్రశ్నించాను.

"ఆ తెచ్చుకున్నానయ్యా. అమ్మగార్లేరా' అంది లోపలికి వచ్చి పరకాయించి చూస్తూ.

"గాజులు నేనూ బాగానే సెలెక్ట్ చేయగలను" అన్నాను తన ముందు అరుగు మీద కూర్చుంటూ.. ఇంట్లో అమ్మ గారున్నారు, లేరూ అనే విషయాన్ని దాటవేస్తూ.

బుట్టలో గాజులు కలియబెడుతూ ఓరగా గౌరికేసి చూస్తూ ఆమాటా, ఈమాటా కలేస్తూ వున్నాను. గౌరి తన కష్ట సుఖాలేవో చెప్పుకుంటూనే గాజుల సౌందర్యాన్నీ, విలువనీ గురించి వైనవైనాలుగా వివరిస్తోంది.

గూడలమర్రిలో ఇవన్నీ సర్వసాధారణమైన విషయాలేనని మృదుల అనడం పదేపదే బుర్రలో తిరుగుతోంది. అందుకే ధైర్యం తెచ్చుకుని మెల్లిగా ముగ్గులోకి దించాను.

"లోపలికి రాకూడదూ! అమ్మగార్లేరు. వందిస్తాను. నువ్వు ఎండలో ఎంత తిరిగితే వందొస్తుంది?" అన్నాను విషయం బోధపడేలా చూస్తూ. గౌరి కలవరంగా చూసింది. మళ్ళీ చూపులు వాకేసి తిప్పింది. ఆపై మెల్లగా, మౌనంగా తల దించుకుంది.

గౌరి దారిలో పడ్తోందన్పించి నా మనసు కేరింతలు కొడుతోంది.

బుట్టలో గాజులు బుట్టలోనే వదిలేసి మెల్లిగా గౌరి చేయి పట్టుకున్నాను. గౌరి మౌనం నాలో ఉత్సాహాన్ని పెంచుతోంది.

లోపలికి రమ్మన్నట్టుగా కన్ను గీటాను. గౌరి పంపులు చూస్తూ ఒక్క క్షణం ఆలస్యాన్ని కూడా భరించలేక పోయాను.

"అయ్యా..ఒక్కమాట!" బెరుకుగా అంది గౌరి.

"ఒక్కమాటేమిటి? ఎన్నయినా చెప్పు గౌరీ! వంద రూపాయిలు చాలవా?"

"అది కాదయ్యా! నాకు డబ్బొద్దు" గునిసింది. విస్తుపోయాన్నేను.

"నాకు ఒక్కగానొక్క కొడుకున్నాడయ్యా. మా ఇంటాయన పెళ్ళయిన్నాటి నుంచి ఏనాడూ నా కష్ట సుఖాల్నెరిగినోడు కాదు. బిడ్డని చదివించాలని నా కోరిక. అయితే మావూళ్ళో పెద్దోళ్ళ పిల్లలు తప్ప చిన్నోళ్ళ బిడ్డలు బళ్ళో కూర్చోడానికి లేదయ్యా. ఒకనాడు బడికి పంపినానని పిల్లోణ్ణి, అయ్యోర్ని కూడా తిట్టి పంపినారయ్యా. మావూరి వెంకట్రాజు మా ఇంటికి వచ్చి నన్ను బెదిరించి పోయినాడు. అక్కడికీ అయ్యోర్ని బతిమిలాడుకున్నా ఇంటి కాడైనా చెప్పమని. ఏం కావాలన్నా ఇస్తానన్నానయ్యా. అయ్యోరు కూడా భయపడిపోయినాడు వెంకట్రాజు దెబ్బకి".

అశ్చర్యపోయాన్నేను. ఇంకా కొన్ని వూళ్ళల్లో ఇటువంటి ఆంక్షలూ, నిషేధాలూ వున్నాయా! నేను ఆలోచనలో పడ్డానని–

"అయ్యా" పిలిచింది గౌరి.

"అయ్యా నువ్వడిగింది నేను కాదన్న. నా కొడుక్కి చదువు నేర్పించయ్యా. నువ్వెప్పుడు కావాలంటే అప్పుడు నేనొస్తానయ్యా" అన్నది బతిమిలాడుతున్నట్టుగా చేతులు జోడిస్తూ.

చాచిపెట్టి లెంపకాయ కొట్టినట్టయింది నాకు. నాలో కోరిక చప్పున చల్లారింది. కడివెడు నీళ్ళు గుమ్మరించినట్టయింది. ఒక్క గడ్డి మోపు కోసమో, అయిదు శేర్ల బియ్యం కోసమో, ఒక పాత చీర కోసమో కొంగు పరుస్తారని విని ఆశ్చర్యపోయేవాడ్ని. నమ్మకం కలిగేది కాదు నాకు. కానీ ఇలా చదువు కోసం, తన కొడుకు భవిష్యత్తు కోసం, వాడి ఉన్నత స్థితి కోసం తన శరీరాన్ని అమ్ముకోవడానికి సిద్ధపడ్డ గౌరి కేసి కోరికతో చూడ్డానికి ఆ తర్వాత నాకు సాహసం చాల్లేదు.

ఇప్పుడామె నాకు ఆమెలా కనిపించడం లేదు. ఆమెలో ఒక మాతృమూర్తి గోచరిస్తోంది. నా తండ్రి తరువాత నా చదువు కోసం, నా భవిష్యత్తు కోసం అహర్నిశలూ శ్రమపడి, ఆరాటపడ్డ నా తల్లి జ్ఞాపకమొస్తోంది నాకు.

కాజోల్ పెళ్ళికి రాని రాణి

బాలీవుడ్ అంతా ఎదురు చూసిన అజయ్ దేవగన్ కాజోల్‌ల పెళ్ళి మొత్తానికి ఫిబ్రవరి 24న చాలా ఎక్కువమంది దగ్గర బంధువుల, స్నేహితుల సమక్షంలో జరిగిపోయింది. ఆ పెళ్ళికి ఆకుపచ్చ బట్టల్లో దిగిన కాజోల్ ముఖంలో పెళ్ళి కళ ఉట్టి పడుతుంటే ఆమె అందం చూడ్డానికి రెండు కళ్ళూ చాల్లేదని చెప్పొచ్చు. అయితే కాజోల్ స్వయంగా ఇంటికెళ్ళి పిలిచినా రాణీముఖర్జీ మాత్రం పెళ్ళికి రాలేదు ఎందుకోమరి?